
*హరిజనుడు అయిన పొరకల బయలు గంగడు పంచాయితీ సర్పంచ్ కావడం ఆశయరీత్యా మంచిదే. అయితే, గంగడు అదివరకూ వున్న బ్రతుకునుకూడా పోగొట్టుకోడానికి కారణమేమిటి?*

**అయ్యా, పెద్దాయనా! నువ్విక్కడుండావా సామీ! బస్టాండులో దిక్కరిసి, బజార్లల్లో దేబరిస్తి, ఓటళ్ళకాడ గుక్కిళ్ళు మింగితి. అందురూ దీన్నేది 'టవును, టవును' అని. నాపాలిటికిది అడివైపోయ. 'అయ్యా!'అంటి. 'సామీ!' అంటి. 'దేవరా!' అంటి. నాగోడు యినిపించుకునే నాధుడే లేకపోయ.**

కూచున్న చోట కూచోని, నిలుచుకున్న చోట నిలుచుకోని మూడు దినాలాయె. ఇంత జేసినావా బగుమంతుడా అని కాళ్ళీడ్చుకుంటా యిట్లా నడిచొస్తావుంటే, యిక్కడ ఈ నాలుగీధులూ కలిసేచోట నువ్వు కనబడితివి.

నాకు ప్రానాలు లేచొచ్చ. నాకతంతా నీ సెవిలో ఎయ్యాలని నీ కాళ్ళకాడికొచ్చి పడిపోయినా. నాకు తెల్సు. నీ మనసు పాలకుండ. నీ గుండె ఎండికొండ. నువు సెవులిప్పి నా కత యింటావు. కండ్లిప్పి నా గతి చూస్తావు. 'ఒరే గంగడూ! ఇదా నీ కత' అని వొక కన్నీటిసుక్క రాలస్తావు. ఆ నమ్మకం నాకుంది. అందుకే సెప్తావుండా.

ఏం సామీ. నీకెన్నేండ్లొచ్చినాయో నాకు తెల్దు. నాకు మాత్తరం నిరుడు గంగపండగలో నలభై ఒకటో, నలభై రెండో అయివుండాల. ఇంత కాలంగా నేనెప్పుడూ యిక్కడికొచ్చి నిన్ను జూచినోణ్ణి గాదు. పొస్తకాల్లో బొమ్మలు జూచి, గోడలపైన పటాలు చూసి నువ్విట్లా వుంటావని అనుకున్నా. చూడగానే గుర్తుపట్టేసినా. నాకీ వూరుకొత్త. ఈ మనుషులు కొత్త. ఈళ్ళు మాట్లాడే మాటలు కొత్త. ఈళ్ళ చేస్టలూ కొత్తే. కొండ గొర్రెను పట్టుకొచ్చి సంతలో తోలినట్టుంది నా పని. అడివి అడివంటారేగానీ ఈ టవును కంటే అడివెంతో మేలు. అక్కడైతే ఆకులో, అలుములో మెయ్యొచ్చు. కాయలో, దుంపలో తినొచ్చు. వాగులో నీళ్ళు తాగొచ్చు. ఏ సెట్టు కిందనైనా చల్లంగా పడుకోవచ్చు. ఇక్కడట్లా కాదే! దీనాలి సిగదరగా. ఏ పని సేయాలన్నా సెయనీరే! రికషా తొక్కతానంటే. బండి దొరకనీరు. మూటలు మోస్తానంటే, ఇంతకుముందట్నించీ ఆ పని జేసేవాడు తన్నకుండా యిడవడు. బాయిలో పూడెత్తతానంటే యిక్కడ యింటింటికీ కొళాయిలైపోయి బాయిలనేటివే లేకపోయ. ఇంక నేనేం జెయ్యాల? పగులంతా నా బతుకిట్లా బండబారిపోయిందా, ఇంక రేత్రుల్లో చీకటి పడేటప్పటికి చూచుకోవలసిందే నా పాట్లు! అరుగులపైన పడుకోనీరు. సత్తరాల్లో అడుగు పెట్టనీరు. గుళ్ళన్నీమూసి బీగా లేసుకుంటారు. ఎక్కడా తావుదొరక్క రోడ్లపైన అట్లా, ఇట్లా తారట్లాడతావుంటే ఈ డెవుడో దొంగ నా కొడుకు దొరికినాడని పోలీసోళ్ళు తరుముకుంటారు. ఆ పుణ్ణాత్ముల కండ్లల్లో పడకుండా వుందామని సందుల్లోకి మళ్ళితే "లావ్. లావ్"మంటా కుక్కలు పైకొస్తాయి. వర్సగా మూడు రేత్తుర్లూ యిట్లనే తెల్లారిపోయ. ఇది నాలుగో దినం. మళ్ళా సీకటి పడబోతా వుండగా నువ్వు కనిపిస్తివి.




నువ్వంటావేమో— అంతగా ఏ పనీ సేతకానోడివి. నోట్లో నాలుక లేనోడివి నువ్వింత దూరం ఎందుకొచ్చినావురా

పిచ్చోడా! అని. నా సామీ! ఆ మాట మాత్తరం అనొద్దు. నక్క ముదిరితే నరుడవుతుందంట! తొండ బలిస్తే వూసర బిల్లవుతుందంట! నెంద్రకాయ కొవ్వితే బొక్కలో వుండక బయటి కొస్తుందంట? నేనేమీ అట్లా పొగురుబట్టి దేశాలపైనబడి నోణ్ణిగాదు ఇంకా గావలిస్తే నా సంగతి మా వూళ్ళో పసల పోలిరెడ్డి నడుగు. పిన పెద్ద రాయప్పనాయుణ్ణి అడుగు. గుడిలో పూజారి నడుగు. అంత పెద్దోళ్ళ నడిగేది యిష్టంలేకపోతే వూరి ముందర గొడ్లు మేపుకునే పిల్లకాయల్ని అడుగు. ఒకరి సొత్తుకు పోయినోణ్ణి గాడు. ఒళ్ళు దాచుకోని పనికి ఎగనామం పెట్టినోణ్ణి గాదు. మాటదప్పినోణ్ణిగాదు. ఏం జెయ్యమంటావు జెప్పు! చిన్న మెత్తు తప్పు జెయ్యక పోయినా వుండూరొదిలి. కట్టుకున్న కొంపనొదిలి. పెళ్ళాం బిడ్డల్నొదిలి. అయినోళ్ళ నందర్నీ వొదిలి తలపైన గుద్దేసుకోని యిట్లా రావలిసొచ్చింది. ఎందుకొచ్చిందంటే – అదేనయ్యా కత! అదే సామీ, ఈ గంగడి కత!

# అజ్ఞాతవాసం

## మధురాంతకం రాజారాం



రాయవరం నుంచి రచ్చల దొడ్డికిపోయే రోడ్డు మీద దళవాయిపేటకు తూరుపుగా సిగరమాకులగుట్ట దాటుకుంటే కనిపిస్తుంది, అదే సామీ మా వూరు. దానిపేరు పొరకలబయిలు. సుట్టూరావున్న గుట్టల్లో పొరక పుల్లలు బలే యిస్తారం అందుకన్జెప్పి ఆ పేరొచ్చిందంట. ఏమాత్తరం వానలు కురిసినా మూణ్ణెల్లు నీళ్ళు పారే కొండనారవకింద వరిమళ్ళు. పంచపాండవులు నీళ్ళు తాగి నారంటని సెప్పుకునే అయిదు కుంటలకింద చెరుకు పైర్లు. ఇంకా యెగువకుపోతే శనిక్కాయలు దివ్వెంగా వూరే యెర్రజేన్లు, మళ్ళకు సేన్లకు సుట్టు కైవారంగా మామిడి తోపులు, మా వూరని సెప్పుకోడం గాదు గానీ, ఊరంటే యిదిరా ఊరు అనిపించేటట్టుగా వుంటాది మా పొరకలబయిలు. సేతిలో నాలుగు రాళ్ళు పట్టుకోని ఒక్కసారిగా యిసిరిపారేస్తే ఒకదాని కొకటి బారెడు దూరంలో, మూరెడు దూరంలో పడవా? అట్లావుంటాయి నాలుగూళ్ళు. కాపోళ్ళుండేది కాపూరు. కమ్మనాయుళ్ళుండేది కమ్మపాలెం. మాలోళ్ళది మాలపల్లె. మాదిగోళ్ళది మాదిగిండ్లు. గ్రామమనే దొకటుండే దానికి దేవుళ్ళుండ[illegible]నేదా? ఉండారు. ఉత్తరాన మాంకాళమ్మ అడివిదోవలో మద్యానాల్లో గొడ్లు, గొర్రెలు పండుకునే మద్దిసెట్ల కింద కాటమరాయడు. కాపూరికీ కమ్మపాలానికి నడీమధ్య బజనగుడిలో రాములవారు. కదలకుండా, మెదలకుండా గుండ్రాయిల మాదిరిగావుండే ఆ దేవుళ్ళ మాటకేంగానీ. తూచుంటా, నడస్తా, మాటాడతా, నాయాలు విచారిస్తా, దరమాలు కూడబలుకుతా గ్రామాన్ని కాపాడుకొచ్చే దేవుళ్ళున్నూ మాకు ముగ్గురే! అత్తిసెట్లో పూత సూపించొచ్చు. కరణం మల్లయ్య గీత గీసినాడంటే దాటేవాణ్ని సూపించలేవు. కుందేలికి కొమ్ము సూపించొచ్చు. మణేగారు రాయప్పనాయుడు వుత్తరువిస్తే మీరేవాణ్ని సూపించలేవు. తెల్లటి కాకిని సూపించొచ్చు. పెసిడెంటు పోలిరెడ్డి గుడ్లురిమిసూస్తే భయంతో గడ

తారల ఫోటోలు
శ్రీదేవి.. జయసుధ.. జయప్రద.. జయమాలిని.. సుజాత.. మాధవి.. ప్రభ.. కవిత.. ఎయన్నార్.. ఎన్టీఆర్.. శోభన్‌బాబు.. కృష్ణ.. కృష్ణంరాజు.. మోహన్‌బాబు.. కమలహాసన్.. చిరంజీవి!
ఏరిలాం ఎవరిఫోటో కావాలన్నా ఫోటోకి 3 రూ॥లు. ఎం.ఓ. చేయాలి....!
ఫోటోతోపాటు సినీతారల అడ్రసులున్న పుస్తకం కూడా పంపబడును!
ఎవరి ఫోటో కావాలో వ్రాయడం మరువకండి!
వై.కె.మూర్తి.
దాసరివారి వీధి * విజయవాడ-2.

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★100% పాలియష్టర్ చీరలు..
★ఫుల్‌వాయిల్, ఆఫ్‌వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రస్ మెటీరియల్సు, 2x2 రుబియాలాన్సు
★స్కూలు యూనిఫారంలు... వగైరాలకు
విజయ షోరూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు
గవర్నరుపేట విజయవాడ-2.

నూతన యవ్వనం పొందండి!
సంతానవంతులు కండి!
చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి!



హస్త ప్రయోగము వలనకలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగముచిన్న దగుట, అవసర కాలమందు అసంతృప్తి, సంతానం లేకపోవుట.
సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టుద్వారా చికిత్సకలదు. ప్రతి ఆదివారం భీమవరం, షణ్ముఖి లాడ్జి నందు ఉదయం గం. 9 నుండి సాయంత్రం 6-30 వరకు క్యాంపు కలదు.
డా॥ డి. మార్కండేయులు,
ఆయుర్వేదభిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్టు
పార్కు రోడ్డు, గుడివాడ-521 301.
ఫోన్సు: 522 & 540
SHAH ADS

గడ లాడకుండా వుండేవాణ్ని సూపించ లేవు. అంత మట్టసంగా, పెద్దంతరం సిన్నంతరం సెడకుండా, ఎగవ గనిమకు దిగవ గనిమకు ఎడం తగ్గకుండా పొరకల బయిల్లో దరమరాజ్జెం జరిగిపోతా వుంటే, ఏ దేవుడికి కన్ను గుట్టిందోగానీ సామీ, ఒక ముసలమొచ్చి పడిపోయింది.

ముసలమంటే మరేందీగాదు, పంచాయితీ వోట్లు!

నీకు తెలియందేముందిగానీ సామీ, రామాయనం తీసుకుంటే రాముడొకడే. ఇద్దురు రాముళ్ళుండరు. భారతం తీసుకుంటే భీముడొకడే. ఇద్దురు భీముళ్లుండరు. మావూరి సంగతీ అంతే! పంచాయతీ పుట్టినప్పటినుంచీ పసల పోలిరెడ్డే పెసిడెంటు. ఆయన కట్టె కడతేరిపోతే ఆ తరవాతేం జేస్తారంటావేమో! ఏం ఆయన కొడుకు సిన నాగిరెడ్డి లేడా? ఆ బయం మాకేమీ లేదు. ఎన్న సేతిలో పెట్టుకొని నెయ్యి కోసరం ఎదుకులాడే వాళ్ళంగాము.

అయితే దొరతనంవాళ్ళు వుండి వుండీ ఒక తిక్కరూలు తెచ్చిపెడ్తారని మాకేం తెల్సు? ఒక దినం మునిమాపటేళ మా పెసిడెంటు పోలిరెడ్డి పిలవనంపితే ఎళ్ళి సేతులు కట్టుకోని దూరంగా నిలబడినాను.

"ఏంరా గంగా! ఎందుగ్గాను పిలిపించినానో తెల్సునా?" అనినాడు పోలిరెడ్డి.

"ఎద్దులుగొట్టి ముద్దలు తినేవాణ్ని సామీ! నాకేం తెల్సు? తమరే సెప్పాల" అని నాను.

"ఏంలేదురా గంగా! కాలాలు మారిపోతా వుండాయి. ఈ పొద్దుండిన రూలు రేపు లేదు. ఇప్పుడొకటి కొత్తగా వచ్చి పడింది. మన పంచాయితీకి మేమెవురూ పెసిడెంటుగా వుండకూడదంట. మీలో ఒకరిని పెట్టుకోవాలంట. కాదుగీదంటే కుదర్దు. ఒప్పుకోరు. నేను కరణంతో, మణేగారితో మాటాడినా. నిన్ను పెట్టడం వాళ్ళకున్నూ యిష్టమే. అంచేత, నేన్జెప్పేదేమంటే, మన పంచాయితీకి నువ్వు 'సర్పంచి'గా వుండాల...."

నా కయితే ఆచ్చెర్యమైపోయింది. "సరపంచా! అదేంది సామీ? నేనెప్పుడూ యిన్లేదే!" అనినాను.


"అదే లేరా! పాత సారాయిని కొత్త సీసాయిలో పోస్తా వుండారు. పెసిడెంటనే మాటెందుకో పనికిరాందై-పోయింది. ఇక మీగట "సరపంచి" అనాలంట! రెండూ ఒకటే. మన పంచాయితీ కింకనువ్వే పెసిడెంటువి. అదీ సంగతి! తెల్సిందా?"

నా ఒళ్ళు మాన్పైపోయింది. నోటిలో నుంచీ మాట బయటికి రాలా! ఇదేం చోద్దెంరా నాయనా అని నోరు తెరిచేసినాను. పుటి బుద్ధి తెలిసినాక యీ మాదిరి యిడూరం ఏనాడూ యినింది లేదు. కాకపోతే నేను.... ఆసాది గంగడు అనే నేను.... వూళ్ళో మారాజులు కాలితో సెప్పిన పనిని చేత్తో చేసుకపోయే నేను — ఎవుడో గవర్నమెంటోడు జెప్పినంత మాత్తరంలో ఏకాదమ్మున సరపంచినై పోతానా? ఒకేళ పోలిరెడ్డి వుండమంటే మట్టుకు నాకు బుద్ధిలేకపోతాదా? అదికాదు పెద్దాయనా! నువు జెప్పు. గుడిలో అమ్మవారుంది. ఆయమ్మకు కత్తే కంచిపట్టు చీర గట్టాల. లేకపోతే దరమావరం సిలుకు చీర గట్టాల. అంతేగానీ బొంత తీసుకొచ్చి కట్టబెడ్తారా ఎవురైనా? ఈ యిపరీతం ఎక్కడైనా వుంటాదా? ఏ కాలంలోనైనా వుంటాదా?

ఇంతేగాదు. ఇంకా ఎంతో దూరం సెప్పి సూసినాను. అయితే ఆయన యినిపించుకోలా. "సర్లేరా గంగా! అయిపోయిన పెండ్లికి మేళాలెందుకు? నువ్వు సరపంచివి. అంతే! ఇంతకూ నీకు చెవ్రాలు పెట్టడమైనా వస్తుందో, లేదో? ముందా సంగతి జూడు" అని, లేచి చక్కా లోపలికెళ్ళిపోయినాడు.

నాకు తలపైన రాయి పడినట్టయిపోయింది. గ్రామంలో ఎందురో పెద్దోళ్ళుండగా, యిదేందిరా ఈ పీడొచ్చి మన గొంతుకు సుట్టుకొనింది— అని దిగులుపడిపోయినా. రేప్పొద్దున్న ఎవురైనా ఆపీస రొచ్చి ఈ కాగితంపైన చెవ్రాలుపెట్టు అంటే ఏం జెయ్యాల? ఇరవై ఏండ్లప్పుడు రేత్రి పలుకూటంలో రుద్ది నేర్చిన అచ్చరాలు. మా పక్కింటి అబ్బోడి దగ్గరవేనా అడిగి తీసుకోని కుదురుగా రాసి సూచినా. పొట్ట పగిలేటట్టుగా నవ్వుతాడే గానీ, కుర్రెదవ అందులో తప్పేముందో సెప్పడే! కడకు తెల్సింది, మూడు రాయాల్సిందానికి బదులు రెండే రాసినానంట! "గండు, గండు" అని వాడెగతాళి పట్టిస్తావుంటే, తల పైకెత్తుకోలేక పోయినా.

ఏం జెప్పుదు సామీ, ఆ చెడ్డదినంకూడా వచ్చేసింది. సూట్లూ కోట్లూ యేసుకోని ఉద్యోగస్తులొచ్చి వూళ్లో దిగేసినారు. "ఇస్కూల్లో మీటింగంట! నిన్ను రమ్మంటావుండారు? అని యెవురో వరు గెత్తుకుంటావచ్చి సెప్పిరి. గుండె బిక్కుబిక్కుమంటావుంటె బయపడతానే ఎళ్ళి నిలబడితి. మణేగారితో కాసేపు మాటాడినాక ఆపీసరు దొర లేచి ముందుకొచ్చి "రండి, రండి సరపంచి గారూ! వచ్చి కూచోండి" అని నాకు




ఫోన్ 76369.

మికో-మిక్స్

మీవద్ద వుంటే
మరో హస్తద్వయాన్ని
మీరు పొందివున్నట్టే




ఆడియోవిజన్
ప్రకాశం రోడ్ * విజయవాడ-2.

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వైద్యవిద్వాన్. వైద్యాచార్య. సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయనవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్కలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్,
3. బి. రోడ్. తెనాలి. ఫోన్ : 700. 1010

కురిచీ సూపించినాడు. పెసిడెంటు పోలిరెడ్డి కరణం మల్లయ్య. మణేగారు రాయప్పనాయుడు యింకా వూరి పెద్దలంతా అక్కడ కొలువు దీరుంటే. ఆళ్ళ మధ్యెన నాకు కురిచీ కావలిసొచ్చిందా? వద్దొద్దు. నే నిక్కడ్నే నిలబడి వుంటానని గింజుకుంటి. ఊఁహూ, ఆయన యినే కోపులోలేడే! నేను కురిచీలో కూచునే దాకా ఆయన నా పీకల మీద కూచునె. కాళ్ళు వణికిపోతావుండాయి. ఒళ్ళంతా సెమట బట్టిపోయింది. నోట్లో తేమలేదు. ఆ తరవాతొక అరగంట సేపటి దాకా అక్కడేమేం జరిగిందో నేనయితే సరిగా జెప్పలేను. పసల చిననాగిరెడ్డి, పచ్చిపులుసు చెంగయ్య. కదిరి నరసప్పము తిరేవుల నాంచారు. యింకా ఒక నలుగురైదుగురుదాకా 'నంబర్లు'గా కురిచీల్లో కొచ్చిరి. ఆపీసరు సూపించినచోట కాగితాలపైన చెవ్రాలు పెడితిమి. ప్రమానకం జెయ్యండని నేర్పిన మాటలన్నీ సదివితే ఆయనపాటకు వంతపాట పాడితిమి. 'అయిపోయిందయిపోయింది నువు పంచాయితీ సరపంచివై పోయినా'వని అందురూ గొంతెత్తి సెప్పిరి. ఏమైనానో, ఎందుకైనానో నాకేం తెల్దు. ఆ బగుమంతుడికే తెలియాల.

నాకు తెలిసిందేమంటే— నేను తిరిగెల్లేటప్పటికి నా గుడిసెలో మటిగోడలు మారలేదు. పైన సొప్పదంటు కప్పు మారలేదు. ఎదురు తడికతో బెట్టుకున్న తలుపు మారలేదు. ఇంట్లో నా సత్తుగిన్నె మారలేదు. అందులో సంగటి మారలేదు. నా పెళ్ళాం కట్టుకునే చింకిపాతలూ మారలేదు. నా బిడ్డలు తొడుక్కునే మాసికల గుడ్డలూ మారలేదు. మరైతే నేను మాత్తరం మారిపోయినానని అంటా వుండారు....

ఆ రోజు రాత్రి తిండి దిని పడుకున్నాక రంగి అడిగింది. "ఏందే మామా! నువు సరపంచివైనావు గదా! దీనికేమైనా జీతమిత్తారా?" అని.

"ఇచ్చేటట్టయితే ఎవురైనా జెప్పరా? ఇచ్చేమాట అనుమానమే!" అనినాను.

"పోనీలే. జీత మిచ్చిరి. ఇయ్యకపోయిరి. సరపంచి వైనాక నువు కూలికెక్కడపోతావులే మామా! ఇంటిదగ్గర్నే వుండు. నేను కూలికి బోతే రెండుముద్దలు తెస్తాను గదా! నీకొకటి, నాకొకటి."

నాకు ఏడుపొచ్చింది. ఆడది సంపాదించుకొస్తే, అందులో భాగం పెట్టుకోని నెనింట్లో ఈగలు దోలుకుంటానా? ఛీఛీ. అదిగూడా బతుకేనా!

తెల్లారించి. పల్లెలో జనమంతా పన్లకు బోయినారు. సెట్టు కింద నులకమంచంలో

## మేలు దీపాలు

చీకటిలో ఎన్నెన్నో దీపాలు!
జీవకోటి సహజసిద్ధ రూపాలు!!
  ప్రమిద గూడు.
  చమురు కూడు.
  వత్తి గుడ్డ
  ఏది లేకపోయినా
  లేదు దీపము!

దీపము లేని కొంపలు!
దేశానికి తలవంపులు!!
దేవునితో తెగతెంపులు!!

  కొండెక్కక ముందె ప్రమిద
  గూడును నిలబెట్టుమమ్మ!
  కొమరు కొనక ముందె మంచి
  చమురుపోసి పెట్టుమమ్మ!
  కొడిగట్టక ముందె వత్తి
  గుడ్డను సరిచేయుమమ్మ!
  వెలుగుతున్న దీపాలను
  పెనుగాలిని వదలకమ్మ!

బువ్వలేని యింటిలోన
దివ్వెల వరుసలు యెందుకు?
నూనెలేని దీపాలను
వెన కేలు వెలిగించకు!

  నడుమ నారిపోవు మంద
  కొడి దివ్వెల దండలేల?
  ఇంటికి కంటికి వెలుగిడు
  చంటివి రెండైన మేలు!

-పాయల సత్యనారాయణ

నె నొక్కణ్ణే మాత్తరం మిగులున్నాను. అదేమంటే. నేను సరపంచిని! పన్జేయగూడదు.

కోరుకోని పరమిచ్చి, కాళ్ళూ సేతులూ కట్టిపారేసినందుకు ఆ దేవుణ్ణి తిట్టుకోవాల. మనుషుల్నని ఏం లాబం?

ఒకటి గాదు, రెండు గాదు-ఈ మానాక నెల రోజులు దొర్లిపోయ ఇట్లా గాదని ఒక దినం తెంపుదెచ్చుకోని గ్రామ

పొవిడి దగ్గరకు పోతి. ముగ్గురు మారాజులూ అక్కడేన్న కనిపించిరి. "ఏంరా గంగా! బాగుండావా?" అని కరణం మల్లయ్య పలకరించె.

"ఏం బాగు సామీ! గ్రామంలో నన్నెవురూ పనికి పిలవడంలేదు. ఆడదాని రెక్కలకష్టంతో సంసారం జరగడంలేదు. పదుకూటానికెళ్ళే పిల్లోడికి నోటు పొస్తకాలు కొనిద్దామంటే పదిరూపాయిలు పేతిలో లేవు. నాకయితే పిచ్చిబట్టిపోయినట్టుండాది. ఇట్లా కాలం గడవడం నావల్లగాదు. ఒకమాట సెప్పిపోదామని వచ్చినాను. తమరు సెలవిప్పిస్తే ఏ రాయవరమో, రచ్చల దొడ్డోసేరి, ఏదో ఒక పన్జేసుకొని నాలుగు రూకలు సంపాదించుకుంటాను...."

"ఒరేయ్, ఒరేయ్! అంత పనెక్కడైనా చేసేవ్!" పినపెద్ద రాయప్పనాయుడు కచ్చితంగా సెప్పేసినాడు." పొరకల బయిలు సర్పంచి మావూళ్ళో కూలిపని చేసుకుంటా వుండాడని పొరుగూరివాళ్ళు చెప్పుకుంటే మేం తలెక్కడ పెట్టుకోవాల? అంతగా నీకు జరుగుబాటు లేకపోతే చిత్తూరి కెళ్ళిపో. అదయితే టవును. అక్కడ నీ అతీగతీ ఎవురూ పట్టించుకోరు. ఏమయ్యా కరణం! నువ్వేమంటావు?"

"అవునవున్నిజమేరా గంగా! కరణం మల్లయ్య బలపరిచినాడు." లేదంటే ఏ రెణ్ణెల్లకో, మూణ్ణెల్లకో ఒక సారి నువ సమితి మీటింగుకు హాజరుగావల్సి వుంటుందేమో! పరవాలేదులే. ఒక పని చెయ్. టౌనులో ఒక పెద్దమనిషితో మాటాడి ఆయన పేరు మాకు రాయించు జవిళంగడి సుబ్బరామయ్యతో చెప్పి పెట్టినావనుకో? 'ఆసాది గంగడు, కేరాపు జవిళంగడి సుబ్బరామయ్య' అని నీకు జాబు రాయిస్తాము. ఆ జాబు చూచుకొని నువు మీటింగుకు రావచ్చు. మీటింగయిపోగానే తిరిగెళ్ళిపోవచ్చు. ఏంరా, గంగా! అర్థమైందా?"

అర్థమైనట్టుగా తల వూపినాను.

అంతే సామీ! ఆ మర్నాడు బయల్దేరి రావడమే రావడం! ఇక్కడ టవున్లో పెద్దమనుషులకేం కొదవ? కాదంటే నా మాట సెవిలో ఏసుకునేవాళ్ళు మాత్తరం కనిపించలా. ఇప్పుడు నువు కనిపిస్తివి. ఆమాటకొస్తే నీకంటే మాకు పెద్ద దిక్కెవరు? బతికినంత కాలం మా బాగు కోసరమే పాటుబడినావంట! మాకు అరిజను లని పేరు బెట్టిందిగూడా నువ్వేనంట! మూడుదినాల పొడుగునా కాళ్ళరిగి పోయేటట్టుగా తిరిగినందుకు నా అదురుష్టం బాగుండి: నువ్వు నాకు దొరికినావు. "ఆసాది గంగడు, కేరాపు గాంధీమహాత్ముడు నాలుగురోడ్లు కలిసేసోటు. చిత్తూరు" అని మా ఊరోళ్ళ? జాబు రాయిస్తే నాకు సేరిపోతుంది గదూ?

ఏం సామీ, జవాబు సెప్పవు?


# JOIN AT ONCE

BEST RESULT! VERY LOW FEE! EFFICIENT POSTAL TUITION!

1. M.B.A., M.B.M., A.M.I.B.M., D.B.A., D.B.M. LL. B (Any Degree Holders are eligible)
2. MYSORE/ANDHRA B. A., B. Com. & M. A., (No previous School or College study required)
3. OSMANIA B.A., B.Com (One Sitting) (P.U. C. / INTER Passed are Allowed.)
4. S.V. M.A.,/M. Com (Two Sittings)
5. COM. UNIVERSITY-INTER, D. Com, B.Com, B.Com (Hons) & M.Com (S.S.L.C., S. S. C., H. S.C., MATRIC, P. U. C., Pre-degree, INTER, ENGG. DIPLOMA Passed/Failed are eligible)
6. ANDHRA MATRIC (No Previous School Study required) Bank Officers / Clerks Course., Allopathy.
7. ACCOUNTANCY 8. SERVICE COMMISSION

## POPULAR & EFFICIENT EDUCATIONAL INSTITUTE IN THE WORLD!

**Recognised and Affiliated with I. A. E., I. B. A. M., A. I. C. A & COM. UNIVERSITY**

GUARANTEE CERTIFICATE WILL BE ISSUED

**For full particulars please send Rs 2/- by M.O.**

## SRI MURUGAN TUTORIALS

[Estd : 21-3-1952 Govt Regd No. : 3072]

**H. O : RISHIVANDIAM, PIN-606 205, TAMILNADU.**

**Regional Office : 41, Arcot Road, Kodambakkam, MADRAS-24**